రాగం :

తాళం :

రచన : ఆరుద్ర

సంగీతం :

గానం :

# 125. తేనె కన్న మధురంరా తెలుగు

తేనెకన్న మధురం రా, తెలుగు ఆ

తెలుగుదనం మా కంటి వెలుగు

తెలుగుగడ్డ పోతుగడ్డ ఎంత పచ్చన, మా

తెలుగు గుండెలో స్నేహము ఎంత వెచ్చన !

మన పొలాల శాంతిపులుగు ఎంత తెల్లన, మన

తరతరాల కథను పాడు గుండె ఝుల్లన

పాటుపడిన వాళ్లకే లోటు లేదని

చాటి చెప్పు తల్లికదా తెలుగుతల్లి

లలితకళలు సంగీతం సాహిత్యం

తెలుగుతల్లి జీవితాన దినకృత్యాలు

గత చరిత్ర ఘన చరిత్ర ఎంత ఖ్యాతి !

గర్వించదగ్గ జాతి తెలుగుజాతి !

అయినా గతంకన్న భవిష్యత్తు ఆశాజనకం

ఆ భావికొరకు ధరించాలి దీక్షాతిలకం